విశాలాంధ్ర

ప్రకాశం

బాపట్ల

శుక్రవారం 21 నవంబరు 2025 8 పేజీలు

మొంథా తుపాను నష్టపరిహారంపై
రైతన్న ఆశలు

- పంటల వారీగా నష్టాన్ని అంచనా వేసిన అధికారులు
- ప్రభుత్వానికి నివేదికలు
- త్వరలోనే రైతులకు నష్టపరిహారం అందజేస్తామన్న అధికారులు
- ఎకరాకు రూ.15 వేల నుంచి రూ.25 వేలవరకు నష్టపరిహారం ఇచ్చే అవకాశం
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సహాయం
- జిల్లాలో 12601 హెక్టార్లలో పంట నష్టం

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : జిల్లాను మొంథా తుపాను అతలా కుతలం చేసిన విషయం విధితమే. కొద్దిరోజుల క్రితం నాలుగు రోజుల పాటు ఏకధాటిగా జిల్లాలో భారీ వర్షాలు పడటంతో వాగులు, వంకలు, చెరువులు పొంగి ప్రవహించడం, తద్వారా పలు రకాల పంటలు దెబ్బతినటంతో వ్యవసాయాధికారులు నష్టాలను అంచనా వేశారు. మండలాల వారీగా ఏఏ పంటలు దెబ్బతిన్నాయి అనే నివేదికను తయారు చేయగా జిల్లా వ్యాప్తంగా 12601.94 హెక్టార్లలో పంట నష్టం పోయినట్లు నివేదికను సిద్ధం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. కేంద్ర బృందం కూడా జిల్లాలో మూడు రోజుల పాటు పర్యటించి జరిగిన నష్టాన్ని కళ్లారా చూశారు. అధికారులు ఇచ్చిన నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. జిల్లాలో ఎక్కువగా పత్తి, మిర్చి, వరి, శనగ, కంది, పొగాకు పంటలకు భారీ నష్టం వాటిల్లగా రాగి, సజ్జ, జొన్న తదితర పంటలకు స్వల్పంగానే నష్టం జరిగింది. జిల్లాలో 12601 హెక్టార్లలో పంటలు దెబ్బతినడంతో రైతులకు కోలుకోలేని దెబ్బతగిలింది. గత రెండు సంవత్సరాల నుంచి జిల్లాలో సరైన వర్షాలు లేక రైతులు అరకొరగా పండించిన పంటలకు కూడా గిట్టుబాటు ధరలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ఏడాది రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కూడా మొంథా తుఫాను ప్రభావంతో వర్షార్పణం అయ్యింది. దీంతో రైతులకు కోలుకోలేని దెబ్బతగిలింది. కౌలుకు భూములు తీసుకొని అప్పులు చేసి వ్యవసాయం చేసినా రైతులకు నిరాశ ఎదురవుతుంది. ప్రతి ఏడాది ఏదో ఒక రూపంలో రైతులకు నష్టం వాటిల్లు తూనే ఉంది. మొంథా తుఫాను ప్రభావం వలన దెబ్బతిన్న పంటలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సహాయం త్వరలోనే అందనుందని జిల్లా వ్యవసాయాధికారులు తెలుపుతున్నారు. తుఫాను వలన జరిగే నష్టాన్ని మిగతా 2 లో ...

ఒంగోలు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

మున్సిపల్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి నారాయణను కోరిన ఎమ్మెల్యే దామచర్ల

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నగర అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మున్సిపల్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖా మంత్రి పొంగులేటి నారాయణను కోరారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ శాఖ మంత్రి పొంగూరు నారాయణని సచివాలయంలోని వారి కార్యాలయంలో గురువారం సాయంత్రం మర్యాద పూర్వకంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు కలిశారు. ఈ సందర్భంగా కలసి ఒంగోలు నియోజకవర్గంలోని పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌లో అభివృద్ధి పనులకు పోతురాజు కాలవ, నల్ల వాగుల అభివృద్ధికి నిధులు మంజూరు గురించి ప్రతిపాదనలు, మెప్మాలో గతంలో జరిగిన, ప్రస్తుతం జరుగుతున్న అవినీతిపైన విజిలెన్స్ ఎంక్వయిరీ వేయాలని, మున్సిపల్ కార్పొరేషన్‌కి రావలిసిన నిధులు సుమారు రూ.79 కోట్లు, కాంట్రాక్టర్‌లకు రావలిసిన పెండింగ్ బిల్స్ మంజూరు విషయం గురించి మాట్లాడినట్టు తెలియజేసారు.

చిన్న కండ్లేరు చెరువు లీకేజీకు మరమ్మతులు
వెంటనే ప్రారంభించాలి

రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్

విశాలాంధ్ర-పుల్లలచెరువు : పుల్లలచెరువు మండలానికి జీవనాడిగా నిలిచే చిన్నకండ్లేరు చెరువు ఎడమ కాలువలో కొన్ని రోజులుగా కొనసాగుతున్న లీకేజీ రైతుల్లో తీవ్ర ఆందోళనలు రేకెత్తిస్తోంది. చెరువుల్లో నీరు నిల్వ ఉండాల్సిన సమయంలో రోజుల తరబడి లీకేజీ కారణంగా నీటిమట్టం పడిపోతోందని, చెరువు కట్ట బలహీనపడే ప్రమాదం ఉందని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ అన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం బృందం పుల్లలచెరువు చిన్నకండ్లేరు లీకేజీ ప్రాంతంలో పర్యటించారు. ప్రసాద్ మాట్లాడుతూ పురోగమనం పేరుతో ఏ ప్రభుత్వం వచ్చినా చెరువుల పరిరక్షణపై సరైన దృష్టి పెట్టకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో చెరువు కట్టకు గండి పడినప్పుడు అప్పటి మంత్రిగా ఉన్న ఆదిమూలపు సురేష్ కొంతపాటి పూడ్చే పనులు చేపట్టినప్పటికీ అవి ఫలితం ఇవ్వకపోవడంతో లీకేజీ సమస్య యథాతథంగా కొనసాగిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం బాధ్యతలో ఉన్న నేపథ్యంలో వెంటనే జోక్యం చేసుకుని చెరువు కట్టను మిగతా 2 లో ...

తక్షణమే స్పందించాలి

- ఎస్సీ ఎస్టీలపై దాడులు చేస్తే సహించేదు లేదు..
- కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



విశాలాంధ్ర - బాపట్ల : ఎస్సీ, ఎస్టీలపై దాడులు, నేరాలు జరిగితే యంత్రాంగం తక్షణమే స్పందించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం జిల్లా స్థాయి పర్యవేక్షణ, నిఘా కమిటీ సమావేశం గురువారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. ఎస్సీ, ఎస్టీలకు అత్యాచార నిరోధక చట్టం రక్షణ వలయంగా ఉందని కలెక్టర్ అన్నారు. చట్టం పక్కాగా అమలయ్యేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న ఎస్సీ, ఎస్టీల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సంఘటనలు జరిగితే బాధితులైన వారికి న్యాయం చేయాల్సి ఉందన్నారు. జీవో 95 ఆధారంగా బాధితులకు తక్షణమే సహాయక చర్యలు అందించాలన్నారు. పరిహారం, ఉద్యోగం కల్పించడం చట్టం నిబంధనలో ఉందన్నారు. గడిచిన రెండేళ్లలో 152 కేసులలో బాధితులకు రూ.1.44 కోట్లు చెల్లించమన్నారు. 29 కేసులను పోలీసులు దర్యాప్తు చేస్తున్నారన్నారు. మరో 265 కేసులు కోర్టు పరిధిలోనే పెండింగ్‌లో ఉందన్నారు. గడిచిన మూడు నెలలలో మూడు కేసుల వారు రాజీపడగా, ఒక కేసులో ముద్దాయిలకు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చిందన్నారు. బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఆ కేసులలో బాధితులు ఉద్యోగానికి అర్హులైతే వారి వివరాలను తక్షణమే సిద్ధం చేయాలన్నారు. ఇప్పటివరకు నమోదైన కేసులు వివరాలన్నీ గూగుల్ షీట్లో పొందుపరచాలని సూచించారు. పోలీసుల దర్యాప్తులో జాప్యం ఉండరాదన్నారు. బాధితులైన వారికి తక్షణమే న్యాయం చేయడం చట్టం బాధ్యతగా ఆయన వివరించారు.సఫాయి కర్మచారుల రహిత సమాజం నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు. సఫాయి కర్మచారుల జిల్లాస్థాయి నిఘా కమిటీ సమావేశం జరిగింది. ఇప్పటివరకు జిల్లాలో సఫాయి కర్మచారులు నమోదు కాలేదన్నారు. గ్రామ పంచాయతీలు, పట్టణ ప్రాంతాలలో ఆయా శాఖల ద్వారా విచారించినప్పటికీ ఆ వృత్తి మనుగడలో లేదన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం జరగాలని ఆయన సూచించారు. పంచాయితీలు, పురపాలక సంఘాల ఆర్థిక వనరులు మెరుగుపడాలని ఆయన చెప్పారు. ఆర్థిక పరిస్థితులు మెరుగుపడితే అభివృద్ధి పనులు మరింత జరిగే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, కమిటీ కన్వీనర్ రాజదిబోరా, కమిటీ సభ్యులు బి పోతురాజు, భగవాన్ దాస్, వెంకటప్రసాద్, ఆల్ ఫ్రెడ్ రాజ్ సువి సాల్మన్, డి ఇమ్మానియేల్, యు సుధాకర్, వాటిలోని ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి అసభ్య ప్రవర్తన — కల్లూరు ప్రాథమిక పాఠశాలలో ఘటన — 3 లో..

సముద్ర తీర ప్రాంతంలో నిఘా పటిష్టం — ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు — 4 లో..

రైతులు ప్రత్యామ్నాయం పంటలపై దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర - దర్శి: రైతులు వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని దర్శి మండల వ్యవసాయ అధికారి రాధా అన్నారు. గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం దర్శి 4,బోట్లపాలెం గ్రామాల్లో నిర్వహించారు. రైతులు వరి కి బదులు గా ప్రత్యామ్నయ పంటల వైపు మొగ్గు చూపాలని తద్వారా తక్కువ సాగు ఖర్చు తో ఆదాయం పొందడమే కాక, భూగర్భ జలాలను సంరక్షించుకోవాలి. భూసార పరీక్షల ఆధారం గా ఎరువులు వాడాలని, భూమి ఆరోగ్యన్ని మెరుగు పరచటం మన బాధ్యత, అప్పుడే మనం భావితరాల వారికి మంచి సారవంతమైన భూమి ని అందించగలం.అందుకొరకు పచ్చి రొట్ట ఎరువులు, జీవన ఎరువులు వాడాలని తెలియడం జరిగింది. ఈ కార్యక్రమం లో పలువురు వ్యవసాయధి కారులు రైతులు పాల్గొన్నారు.

బీఎల్‌వోలకు అవగాహన

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : తహసీల్దార్ కార్యాలయంలో బిఎల్‌వోలకు ఓటర్ల గుర్తించే కార్యక్రమాలు భాగంగా గురువారం స్థానిక డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున నాయుడు ఆధ్వర్యంలో బిఎల్‌ఓలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున నాయుడు మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్లో భాగంగా 2002 సంవత్సరంలో ఉన్న ఓటర్లను, ఓటర్ లిస్టులో గుర్తించి, వారి సంతానంలో 18 సంవత్సరాలు నిండిన వారిని గుర్తించి ఓటర్ లిస్టులో చేర్చాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ వి నాగేశ్వరరావు, బిఆర్వోలు పాల్గొన్నారు.

వ్యక్తిపై కత్తితో దాడి

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : పెద్ద మంతనాల చెంచు గిరిజన గూడెంలో ఒక చెంచు గిరిజన వ్యక్తిపై, మరొక చించు గిరిజనుడు కత్తితో దాడి చేసే సంఘటన మండలంలోని పెద్ద మంతనాల చెంచు గిరిజన గూడెంలో గురువారం జరిగింది. అందిన సమాచారం మేరకు పెద్ద మంతనాల గూడానికి చెందిన ఏ అంకన్న 25 సంవత్సరాలు, అదే గూడానికి చెందిన పెదనాన్న కొడుకు ఏ నాగన్న భార్య విషయంలో మాట మాట పెరిగి, గొడవ పడి ఏ నాగన్న అనే వ్యక్తి కత్తితో అంకన్న పై దాడి చేయగా అంకన్న 25 సంవత్సరాలు మృతి చెందాడు. దీంతో సమాచారం అందుకున్న వెంటనే, మార్కాపురం డిఎస్పి నాగరాజు మరియు ఎర్రగొండపాలెం సిఐ అజయ్ కుమార్, దోరాల ఎస్సై వి మహేష్ స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వ్యవసాయ కార్మికుల రుణాలను సమగ్ర మాఫీ చేయాలి

రైతు సంఘం జాతీయ నాయకులు చుండూరి రంగారావు

విశాలాంధ్ర-మద్దిపాడు : వ్యవసాయ కార్మికుల రుణాలను సమగ్రంగా మాఫీ చేసేందుకు ప్రభుత్వం కృషి చేయాలని రైతు సంఘం జాతీయ నాయకులు మాజీ ఎంపీపీ చుండూరు రంగారావు తెలిపారు. మద్దిపాడు నటరాజ కళా కేంద్రంలో ఏర్పాటు చేసిన రైతు సంఘం సమావేశంలో చుండూరి రంగారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2021 డిసెంబర్ 9న ఇచ్చిన హామీ ప్రకారం పంటల మద్దతు ధరను అమలు చట్టం చేయాలని తెలిపారు. రూపొందించాలని తెలిపారు. రైతులు కవులు రైతులు వ్యవసాయ మార్కెట్లన్నింటిని పంటలను కనీసం మద్దతు ధరకు కొని రైతును అభివృద్ధి చేయాలని తెలిపారు. రైతులకు వడ్డీ లేని రుణాలను అందించాలన్నారు. రిజర్వ్ బ్యాంకులో ఉన్న మిగులు నిధులను నా బాధ్యత తరలించాలని తెలిపారు. విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ 2005 బిల్లు విరమించాలని స్మార్ట్ మీటర్లు ఏర్పాటు విరమించుకోవాలని నెలకు 300 యూనిట్లు లోపు గృహ వినియోగదారులకు ఉచిత విద్యుత్తు ఇవ్వాలని తెలిపారు. పంటలు ప్రకృతి వైపరీత్యాలు జాతీయ విపత్తులలో గుర్తించాలని నష్టాల్లో అంచనాలను భౌతికంగా నిర్వహించాలని ఎన్యుమరేషన్ కమిటీల్లో రైతు ప్రతినిధులకు స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ అమలు చేయాలని రైతులు పాడి పరిశ్రమల్లో నష్టాలను ప్రభుత్వమే పరిహారం చెల్లించాలని తెలిపారు. రైతు నాయకులు కనపర్తి సుబ్బారావు మాట్లాడుతూ అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయాలని తెలిపారు. ప్రభుత్వ రంగాల్లో పంటలకు పశువుల భీమా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఎరువులపై కోతలు దించిన 87 వేల కోట్లు సబ్సిడీంచాలని డిమాండ్ చేశారు. రైతులకు వ్యవసాయ కార్మికులకు నెలకు పదివేల చొప్పున పెన్షన్ అందించాలని చెప్పారు. మాజీ సర్పంచ్ జజ్జన శరత్ బాబు మాట్లాడుతూ జీఎస్టీ చట్టాన్ని సవరించాలని రాష్ట్రాలకు 60 శాతం వాటాహక్కుల్ని ఇవ్వాలని తెలిపారు రాష్ట్రాల హక్కులు హరించే సహకార విధానం వ్యవసాయ మార్కెట్ విధానం ఉపసంహరించుకోవాలని తెలిపారు. శనగలకు గిట్టుబాటు ధర కేంద్ర ప్రభుత్వం కల్పించాలని క్వింటా వక్కింటికి 10000 ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గంట కోటేశ్వరరావు గంగిశెట్టి నరసింహారావు వెంకటేశ్వరరావు నేలటూరి సత్యనారాయణ నట్టే సుబ్బారావు సూర్యనారాయణ ఏమని సుబ్బారావు బడితల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

కాల భైరవుడికి శిద్దా లక్ష్మి పద్మావతి పూజలు

విశాలాంధ్ర-ఒంగోలు : శ్రీ స్వర్ణాకర్షణ కాలభైరవ సేవా సమితి ఒంగోలు వారి ప్రథమ వార్షిక మహోత్సవం ఒంగోలు మంగమూరు రోడ్డు గాయత్రి మందిరంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి,శిద్దా రాఘవరావు సతీమణి శ్రీమతి శిద్దా లక్ష్మీ పద్మావతి మరియు ప్రముఖ పారిశ్రామికవేత్త శిద్దా సూర్యప్రకాశరావు, జయశ్రీ దంపతులు హాజరై శ్రీ స్వర్ణాకర్షణ కాలభైరవ స్వామి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శిద్ధా లక్ష్మీ పద్మావతిచే ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా కాలభైరవ చిత్రపటాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా వచ్చిన ముఖ్య అతిథులకు శ్రీ స్వర్ణాకర్షణ కాలభైరవ కమిటీ సభ్యులు ఈ కాలభైరవ చిత్రపటాలను అందజేశారు. అనంతరం సుమారుగా 400 మందికి అన్న ప్రసాద వితరణ వచ్చిన ఆదిత్య అతిథులచే లక్ష్మీ పద్మావతి చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో గాయత్రి మందిర సెక్రటరీ తూనుగుంట మల్లికార్జునరావు మందిర వైస్ ప్రెసిడెంట్ పివి శేఖర్ ఆలపాటి సీతారామయ్య, గాయత్రి మందిర కమిటీ సభ్యులు,శిద్దా వెంకట ప్రసాద్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్వామిత్వ సర్వేను సక్రమంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని అన్ని గ్రామాల్లో స్వామిత్వ సర్వేను సక్రమంగా నిర్వహించాలని, ఎంపీడీవో తేళ్ల రవికుమార్ పేర్కొన్నారు. మండలంలోని చదలవాడ, బి.నిడమనూరు గ్రామాల్లో జరుగుతున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లు, ఇళ్ల స్థలాల కొలతలు తీసి సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. కొలత వివరాలను ఆస్తి యజమానులకు తెలియజేస్తున్నామని, దీనిపై అభ్యంతరాలను యజమానులు అధికారులకు తెలియజేయవచ్చన్నారు. కార్యక్రమంలో ఆయా పంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో చోటుచేసుకొంది. అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన పి.శ్రీను గురువారం ఉదయం ఒంగోలు వైపు నుంచి చీరాల వైపు తన ద్విచక్ర వాహనంపై వెళుతున్నాడు.

ఉప్పుగుండూరులోని నాగన్నవాగు సమీపంలో అదేవైపు వస్తున్న కారు వెనుక నుంచి బైకును ఢీకొట్టింది. దీంతో బైకు ఉన్న శ్రీనుకు తీవ్ర గాయాలయ్యాయి. ఆయన ఒంగోలు రిమ్స్ లో చికిత్స పొందుతున్నాడు. బాధితుడిని నాగులప్పలపాడు ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, వైసీపీ నాయకులు కాటూరి ఆదెయ్య, కాట్రగడ్డ శ్రీనివాసరావు, తదితరులు పరామర్శించారు. కాగా ప్రమాద ఘటనపై నాగులుప్పలపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైతన్న ఆశలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక ఎకరాకు 25 వేల నుంచి 15 వేల వరకు నష్టపరిహారం ఇచ్చే అవకాశం ఉంది. దీనిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహాయం వేరువేరుగా రానుంది. దీనిని మొత్తంగా జోడించి రైతులకు అందజేయనుంది. జిల్లాలో పంటల వారీగా ఏఏ పంట ఎన్ని హెక్టార్లలో నష్టం జరిగిందనే దానిపై పూర్తి స్థాయిలో నివేదికలు సిద్ధం చేసిన అధికారులు ఆ మేరకు త్వరలోనే రైతులకు నష్టపరిహారం ఇచ్చేందుకు కసరత్తు జరుగుతుంది.

వెంటనే ప్రారంభించాలి

(మొదటిపేజీ తరువాయి)

రక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. చెరువు కట్ట బలహీనత కొనసాగితే కింది తెల్లగట్లతో పాటు పరిసర గ్రామాలు ప్రమాదంలో పడే అవకాశముండటంతో రైతులు గండిపడే భయంతో రాత్రింబవళ్లు ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. టీ-5 కాలువకు అనుబంధంగా ఉన్న ఈ చెరువు ఒక టీఎంసీ సామర్థ్యం కలిగి ఉండగా, భూగర్భ జలాల పెరుగుదలకు ప్రధాన ఆధారంగా నిలుస్తుందని, దాదాపు 2500 ఎకరాలకు సాగునీరు, 5000 బోర్లకు ఈ చెరువు జీవనాధారమని ఆయన గుర్తుచేశారు. నీరు ఇలా వృథా అవుతుండగా అధికారులు, ప్రజా ప్రతినిధులు చలనం లేకపోవడం బాధాకరమని, మరికొద్ది రోజులు ఇలా కొనసాగితే రాబోయే వ్యవసాయ కాలం సంక్షోభంలో పడుతుందని రైతులు పేర్కొన్నారు. చెరువులో ఇప్పటికే రెండు అడుగుల మేర నీరు బయటకు వెళ్లిపోయినట్లు రైతులు తెలిపారు. ఈ విషయం మీద మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఇరిగేషన్ శాఖ అధికారులను రైతు సంఘం ఇప్పటికే అప్రమత్తం చేసినట్లు తెలిపారు. చెరువు కట్టకు శాశ్వత పునరుద్ధరణ పనులకు ఒక కోటి 40 లక్షల ప్రతిపాదనను ప్రభుత్వం వద్దకు పంపినట్టు, అలాగే ఎఫ్డిఎ కింద 20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఇరిగేషన్ విభాగం ఫోన్ ద్వారా తెలిపిందని రైతుసంఘం నాయకులు వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, నీటిపారుదల శాఖ వారు తక్షణ చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు, ధర్నాలు తప్పవని రైతు సంఘం మిగతా సంఘాలతో కలిసి ఉద్యమానికి సిద్ధమవుతామని నాయకులు హెచ్చరించారు. చెరువును కాపాడుకోవడం ఈ ఆయకట్టు కింద ఉన్న ప్రతి రైతు బాధ్యతగా వారు పిలుపునిచ్చారు. ఆయన వెంట రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేవండ్ల శ్రీనివాస్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మన్నె సాంబశివరావు, వెలుగొండ ప్రాజెక్టు సాధన సమితి సభ్యులు కొర్లకుంట జానకిరఘు, జి.గురునాథం, కె.కోటిరెడ్డి, సిపిఐ నాయకులు గుంటూరు శ్రీనివాసరావు చారి మాజీ ఎంపీటీసీ ఇదెమ్మ, ఆయకట్టు మాజీ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, ఆనందరావు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-మార్కాపురం : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం గురువారం స్థానిక గ్రంథాలయం భవన్‌లో ఘనంగా జరిగింది. సీనియర్ జర్నలిస్ట్ ఓరుగంటి మల్లిక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ డివిఎస్. నారాయణరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకాగ్రతకు, మానసిక ప్రశాంతతకు, విజ్ఞాన వికాసానికి అన్నిటికన్నా మానవ మేధస్సుకు గ్రంథాలయాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి బి. రామదాసు నాయక్, విశ్రాంత ఉప సంచాలకులు డా.అన్నపురెడ్డి వీరారెడ్డి, ఉపన్యాసకులు డాక్టర్ ఎమ్.శేషకుమార్, కె.విజయలక్ష్మి, సామాజిక కార్యకర్త తదితరులు పాల్గొన్నారు. గ్రంథాలయ ముగింపు సభ కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ పోటీలలో బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు, బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినీలు మరియు ఓం సాయి వికాస్ విద్యార్థులు, మున్సిపల్ పాఠశాల విద్యార్థులు బహుమతులు, సాధన కాలేజీ విద్యార్థులు బహుమతులు పొందారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన అధికారులకు, విద్యార్థులకు గ్రంథాలయ విశ్రాంత పాలకులు డివి సుబ్బారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

సామాజిక ఆర్థిక పరిస్థితులపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామీణ ప్రాంత రైతులకు సామాజిక ఆర్థిక పరిస్థితులపై ఆచార్య ఎన్జీరంగా బాపట్ల వ్యవసాయ కళాశాల (రావేప్) విద్యార్థులు గురువారం రైతులకు అవగాహన కల్పించారు. మండల కేంద్రమైన ముండ్లమూరులోని రామాలయం వద్ద గ్రామ ప్రజలు, రైతులతో కలిసి వ్యవసాయ విద్యార్థులు వనరులు, పంటల సాగు విధానాలు, గ్రామంలో సామాజిక ఆర్థిక పరిస్థితులను గుర్తించి చర్చించారు. పిఆర్ఏ (పార్టిసి పేటరీ రూరల్ అప్రై జెల్) ప్రక్రియలో భాగంగా సీజనల్ క్యాలెండర్, వెన్ రేఖా చిత్రం, మాతృక ర్యాంకింగ్, రిసోర్స్ మ్యాపింగ్, ట్రాన్సక్ వాక్కు, ప్రైమెన్ వంటి పద్ధతుల ద్వారా గ్రామ వ్యవసాయంపై లోతైన అధ్యయనం చేపట్టారు. బాపట్ల వ్యవసాయ కళాశాల అధ్యాపకులు ఈ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ విద్యార్థులు ప్రాక్టికల్‌గా వ్యవసాయ సమస్యలు రైతుల అవసరాలపై అవగాహన పరుచుకోవడానికి పి ఆర్ఏ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థులు పి భారత్, పి అర్జున్, ఎస్ కె బాజీ, అప్ర మేయ, అనుప మ్ రాయ్, రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి అసభ్య ప్రవర్తన

- కల్లూరు ప్రాథమిక పాఠశాలలో ఘటన
- ఉపాధ్యాయుడితో విద్యార్థినుల తల్లిదండ్రుల ఘర్షణ
- గతంలో ఇదే తీరుతో మూడుసార్లు సస్పెండ్

విశాలాంధ్ర- కురిచేడు : విద్యాబుద్ధులు నేర్పుతూ విద్యార్థులను సరైన మార్గంలో నడపాల్సిన ఉపాధ్యాయుడు పెడదారి పట్టి విద్యార్థినిలతో అసభ్యంగా ప్రవర్తిస్తుండటం గురువారం వెలుగులోకి వచ్చింది. మండలములోని కల్లూరు మెయిన్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో పి.సురేష్ ఈ విద్యా సంవత్సరము విధుల్లో చేరాడు. ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో 7 గురు విద్యార్థులు ఉన్నారు. తక్కువ మంది విద్యార్థినీలు ఉండటంతో వారితో అనుచితంగా ప్రవర్తిస్తున్నాడు. ఉపాధ్యాయుని అసభ్య ప్రవర్తనను ఓ విద్యార్థి తండ్రి గురువారం చూశాడు. అతను తన కుటుంబ సభ్యులతో వచ్చి ఉపాధ్యాయులతో ఘర్షణకు దిగాడు. తోటి ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు సర్ది చెప్పి స్కూల్ నుంచి బయటికి పంపారు. ఈ విషయం బయటికి తెలియడంతో కల్లూరు క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడిని మండల విద్యాశాఖ అధికారి విచారణకు ఆదేశించారు. విద్యార్థులను విచారించగా, ఆ విచారణలో వాస్తవమేనని తేలినట్లు సమాచారం, ఎంఈఓ ఉపాధ్యాయుడిని తన కార్యాలయానికి పిలిపించి విచారించారు. ఎస్సై సైతం సదరు ఉపాధ్యాయుని పోలీస్ స్టేషన్‌కి పిలిపించి విచారించారు. సదరు ఉపాధ్యాయుడు పి.సురేష్ గతంలో కూడా మూడుసార్లు సస్పెండ్ అయ్యారు. గతంలో చీరాల మండలం ఈపురుపాలెం ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినిల పట్ల అసభ్య ప్రవర్తనతో సస్పెండ్ అయ్యాడు. సంతమాగులూరు మండలం కొమ్మలపాడు ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో సైతం ఇదే తీరున ప్రవర్తించడంతో సస్పెండ్ అయ్యాడు. అక్కడనుండి ఈ సంవత్సరం జూన్ మాసంలో జరిగిన సాధారణల బదిలీల్లో భాగంగా కురిచేడు మండలానికి బదిలీపై వచ్చారు. ఇక్కడ కూడా సదరు ఉపాధ్యాయుని ప్రవర్తనలో మార్పు రాకపోగా అసభ్యకరంగా ప్రవర్తించడంతో గ్రామస్తులు దేహశుద్ధి చేసేంతవరకు వెళ్లారు. పాఠశాలలో ఉన్న తోటి ఉపాధ్యాయులు చొరవతో ఘర్షణ సద్దుమణిగింది. ఈ విషయమును విద్యాశాఖ అధికారి ఆర్ వస్త్రం నాయకుని వివరణ కోరగా తమ దృష్టికి వచ్చిందని, విచారిస్తున్నామన్నారు. జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

వీఆర్ఏల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వీఆర్వోల సంఘం ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థలో సుమారు19.359 మంది పనిచేస్తున్నార న్నారు. సుదీర్ఘ కాలం నుండి చాలా తక్కువ వేతనంతో పనిచేస్తున్నామన్నారు. గ్రామ రెవెన్యూ సహాయకులకు తక్షణమే పే స్కేలు, జీతాలు పెంచాలని, అర్హత ఉన్న వీఆర్ఏలకు వీఆర్వోలుగా, రికార్డు అసిస్టెంట్‌గా, అటెండర్లుగా ప్రమోషన్లు ఇవ్వాలని, న్యాయమైన సమస్యలను పరిష్కరించి ప్రభుత్వాన్ని కోరుతూ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసిల్దార్ ఆర్ శ్రీకాంత్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పి జ్యోతి, షేక్ మహబూబ్ భాష,పాలేపోగు వెంకటరావు, పి సులోచన, జిర్రా మంగమ్మ, టీ.కోటయ్య, వి.ఏసు, కే నాగార్జున, టీ దాస్, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు

విశాలాంధ్ర - వెలిగండ్ల : గ్రంథాలయ 58వ వారోత్సవాలు బుధవారంతో ముగిశాయి. ఈ క్రమంలో గ్రంథ పాలకుడు ఆళ్ల భాస్కర్ మండలంలోని ప్రాథమిక పాఠశాల, సాయి వికాస్ స్కూల్, కస్తూర్బా గాంధీ పాఠశాల, శ్రీకృష్ణ అప్పర్ ప్రైమరీ స్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, కుర్చీలాట, డ్రాయింగ్ స్కిప్పింగ్, పోటీలను నిర్వహించారు. ఎంఈఓ దాసు ప్రసాద్ చేతుల మీదుగా గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేస్తూ ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయానికి రావడం పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని గ్రంథాలయాల్లోని పుస్తకాలు చదివి ఎంతోమంది ఉన్నత శిఖరాలను అధిరోహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉమాపతి, డి.వెంకటేశ్వర్ రెడ్డి, మేరీ, సుబ్బలక్ష్మి, ధనలక్ష్మి, రజిత, అనిత పాల్గొన్నారు.

కాట్రగంటలో అన్నదాత సుఖీభవ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని కాట్రగుంట పంచాయతీలో అన్నదాత సుఖీభవ పథకాన్ని గురువారం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము ఇస్తున్న అన్నదాత సుఖీభవ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందు ప్రాముఖ్యత, జీవాలు పెంపకంలో యాజమాన్య పద్ధతులు, పశువులు జీవాల్లో వచ్చేది వ్యాధులపై ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించి ఉపాధి హామీ పథకం కింద మిని గోకులాలు పశుగ్రాసం సాగు పశువులకు నీటి తొట్లను గురించి తెలియజేశారు. ప్రకృతి విపత్తుల వలన పశువులు మృతి చెందినట్లయితే గతంలో 37, 500 రూపాయలు బీమా కింద ప్రభుత్వం చెల్లిస్తుందని దాన్ని ఇప్పుడు 50 వేలకు పెంచి పోషకులకు ఆర్థిక భరోసా ప్రభుత్వ ఇచ్చిందని గుర్తు చేశారు. పోషకులు పశు సంచార ఆరోగ్య సేవ వాహనం గురించి, పశు బీమా గురించి తెలియజేశారు. అనంతరం 50శాతం రాయితీపై పశుదానా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పశు వైద్య ఉపసంచాలకులు డాక్టర్ రాఘవయ్య, పొదిలి పశు వైద్య సహాయకులు పి.వేణు గొట్ల గట్టు పశు వైద్యాధికారి వి రాజ్యలక్ష్మి జిల్లా నోడల్ అధికారి డాక్టర్ భరత్ నాయకులు కే.నాసరయ్య ఎం.వెంకటేశ్వర్లు, బాల చెన్నయ్య పాల్గొన్నారు.

కౌశల్ క్విజ్ పోటీలో మల్లంపేట విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని మల్లంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కౌశల్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు కోఆర్డినేటర్ పిన్నిక ప్రసాద్ తెలిపారు. 10వ తరగతి విద్యార్థులు శ్రీలక్ష్మి, కె.సరస్వతి, 9వ తరగతి విద్యార్థులు బి.నందిని, సకినా, 8వ తరగతి విద్యార్థులు యం.విష్ణువర్ధన్, పి.శ్రీలక్ష్మి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారని, ఈ నెల 27, 28వ తేదిల్లో జిల్లా స్థాయి ఆన్‌లైన్ క్విజ్ పోటీ ఉంటుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు పివిఎన్ ఆనంద్‌బాబు, ఉపాధ్యాయులు పిన్నిక ప్రసాద్, నరసింహాచార్యులు, వెంకటేశ్వర్లు, నాగమణి, కాశయ్య, క్రిష్ణమోహన్ విద్యార్థులను అభినందించారు.

ఆనంద ఆశ్రమంలో అయ్యప్ప పడి పూజ

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక ఆనంద ఆశ్రమంలో కార్తీక అమావాస్య పురస్కరించుకుని మహాన్యాస పూర్వక మహా రుద్రాభిషేకాలు, అరటి బోదల మండపాల నడుమ అయ్యప్ప స్వామి పడి పూజ భజన కార్యక్రమం ధర్మకర్త భైరవానంద స్వామి పర్యవేక్షణలో ఘనంగా నిర్వ హించారు. అర్చకులు మణిబాబుశర్మ, గురు స్వాములు కె.వెంకటేశ్వర్లు, చెన్నంశెట్టి వెంకట్రావు, సుబ్బారావు, అడివయ్య, బత్తుల బ్రహ్మయ్య, యం. వెంకటేశ్వర్లు పాల్గొని భజనలు, ప్రత్యేక పూజలు చేసి శివ తాండవంతో పరవశించి పోయారు.

జాబ్ మేళాతో యువతకు ఉపాధి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : జాబ్ మేళాతో యువతకు ఉపాధి కలుగుతుందని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ అన్నారు. యర్రగొండపాలెం ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఉచిత జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో జిల్లా ఎంప్లాయ్మెంట్ అధికారి రమాదేవి, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి రవితేజ, కళాశాల ప్రిన్సిపాల్, పది కంపెనీలకు సంబంధించిన హెచ్ఆర్‌లు, పాల్గొన్నారు. గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ యువత భవిష్యత్తు కోసం చంద్రబాబు నాయుడు తీసు కుంటున్న నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి మార్గదర్శకాలు అవుతున్నాయి అని చెప్పారు. ముఖ్యంగా టెక్నాలజీలో ముందంజలో ఉండే కంపెనీలు, తయారీ పరిశ్రమలు, స్కిల్ డెవలప్మెంట్ రంగంలో పెట్టుబడులు రాబట్టడంలో లోకేష్ బాబు పాత్ర అత్యంత కీలకమైంది అన్నారు. రాష్ట్రంలో మరిన్ని పరిశ్రమలను నెలకొల్పడమే కాకుండా, యువత అవసరమైన నైపుణ్యాల కోసం ప్రత్యేక శిక్షణ తీసుకువస్తూ, ప్రతి యువకుడికి ఉద్యోగ అవకాశం అందేలా కృషి చేస్తున్నారని వివరించారు. ఈ కార్య క్రమంలో ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల అధ్యక్షులు వెంగల్ రెడ్డి, వేగినాటి శ్రీనివాస్, కాకర్ల కోటయ్య, మంత్రునాయక్ పాల్గొన్నారు.

సముద్ర తీర ప్రాంతంలో నిఘా పటిష్టం

ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - సింగరాయకొండ : సముద్ర తీర ప్రాంతంలో భద్రత నిఘా పటిష్ట నిర్వహణలో భాగంగా సింగరాయకొండ మండల పాకల తీర ప్రాంతంలో రామాయపట్నం సిఎస్‌పిఎస్ పరిధిలోని నాలుగు మండలాలు గుడ్లూరు, ఉలవపాడు, టంగుటూరు, సింగరాయకొండ, సముద్ర తీర ప్రాంతంలో సాగర్ కవచ్ కోస్టల్ సెక్యూరిటీ ఎక్సర్‌సైజ్ మోక్ డ్రిల్ ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ ఎక్సర్‌సైజ్‌లో ఇండియన్ కోస్ట్ గార్డ్, ఇండియన్ నేవీ, యల్ అండ్ ఓ, కోస్టల్ సెక్యూరిటీ పోలీస్, మేజర్,నాన్ మేజర్ పోర్టులు, ఇంటలిజెన్స్, మత్స్య శాఖ వివిధ భద్రతా విభాగాలు పాల్గొన్నాయి. ఈ ఎక్సర్‌సైజ్‌లో బ్లూ ఫోర్స్, రెడ్ ఫోర్స్ అనే రెండు విభాగాలు పాత్ర పోషిస్తాయి. దాడి చేసే గ్రూపును రెడ్ ఫోర్స్ అని పిలుస్తారు, దాడిని అడ్డుకొనే కోస్టల్ సెక్యూరిటీ ఏజెన్సీలను బ్లూ ఫోర్స్ అంటారు. ఈ రెడ్ ఫోర్స్ టీం పోలీస్ హెడ్‌క్వార్టర్స్, ఓడరేవులు, రైల్వేస్టేషన్, బస్ స్టాండ్స్, కీలకమైన ఇన్‌స్టాలేషన్‌లు, మౌలిక సదుపాయ కేంద్రాలు, ముఖ్యమైన గౌర్నమెంట్ కార్యాలయాలలో డమ్మి పేలుడు పదార్థాలను పెట్టడానికి ప్రయత్నిస్తుంది. ఇటువంటి కార్యకలాపాలు జరగకుండా బ్లూ ఫోర్స్ అడ్డుకుంటుందని వివరించారు. అదేవిధంగా వీరి పని విధానాలు రాష్ట్రంలో కోస్టల్ సెక్యూరిటీ యంత్రాంగం యొక్క ప్రభావం, సామర్ధ్యాన్ని తనిఖీ చేయడం. అన్ని ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు ఫిష్ ల్యాండింగ్ పాయింట్ల వద్ద క్షుణ్ణంగా తనిఖీలు ఉండేలా యంత్రాంగాన్ని అభివృద్ధి చేయడం. సముద్రం నుండి వచ్చే ముప్పును ఎదుర్కోవడానికి తీరప్రాంత వీఏలు, విపిలు, ఓడరేవుల సంసిద్ధతను అంచనా వేయడం. రాష్ట్రంలో కోస్టల్ సెక్యూరిటీ నెట్‌వర్క్‌ను పెంచడం, స్టాక్ హోల్డర్స్ మధ్య కోఆపరేషన్‌ను అభివృద్ధి చేయటంలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు డియస్పీ (యన్ ఓ) ఎస్ చంద్రమోహన్, ఒంగోలు డీయస్పీ ఆర్.శ్రీనివాసరావు, పర్యవేక్షణలో, సిఎస్‌పిఎస్ ఇన్స్పెక్టరు జీ.శివన్నారాయణ, సింగరాయకొండ సీఐ హజరాత్తయ్య, యాస్పి మహేంద్ర, కోస్టల్ గార్డ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-టంగుటూరు : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ ములు ముగింపు కార్యక్రమం గురువారం స్థానిక గ్రంథాలయం ఆవరణంలో జరిగినది. గ్రంథాలయ నిర్వాహకుడు గుమ్మడి వర్ధన రాజు ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య అతిథులుగా బెల్లం జయంతి బాబు, బెజవాడ వెంకటేశ్వర్లు కామని విజయకుమార్ తోకల భారతి స్థానిక విద్యా సంస్థలైన గవర్నమెంట్ హైస్కూల్ గవర్నమెంట్ జూనియర్ కాలేజి విద్యార్థిని విద్యార్థులు మరియు టంగుటూరు ప్రైవేట్ విద్యా సంస్థలు శ్రీ చైతన్య శాతవాహన, భాష్యం క్రాంతి, విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

కంభంలో చోరీ

విశాలాంధ్ర -కంభం : కంభంలో పలుచోట్ల చోరీలు జరిగాయి. సమాచారం మేరకు బుధవారం అర్ధరాత్రి ఆర్టీసీ బస్సు స్టాండ్ సమీపంలోని మద్యం దుకాణం ఎదురుగా ఉన్నఎలక్ట్రికల్, మోటార్ పంపుల దుకాణంలో దొంగలు తాళాలు వేసిన షెట్టర్లను ఇనుపరాడ్లతోఎత్తి చోరీకి పాల్పడ్డారు. ఎలక్ట్రికల్ దుకాణంలో ఐదు వేలు, మోటార్ పంప్ దుకాణంలో రెండు వేలు నగదు అపహరించుకు పోయినట్లు సమాచారం. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు క్లూస్‌టీం వచ్చి పరిశీలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎల్ కోటలో చోరీ : మండలంలోనిఎల్ కోటగ్రామం లోమతిస్థిమితంలేనియువకుడు ఓఇంట్లో నిద్రిస్తున్న ఓ మహిళా మెడలో ఉన్న మూడు తులాల గొలుసును లాగి వెళుతున్న క్రమంలో గొలుసు కిందపడింది. బాధితురాలి భర్త గోపినేని సుబ్బయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితున్ని విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని కంకణంపాడు, మరపగుంట్ల గ్రామాలలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలొ పొలం పిలుస్తుంది నిర్వహించారు. వ్యవసాయ అధికారిని తమ్మినేని శిల్ప మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పియం కిసాన్ డబ్బులు జమ కానీ రైతులు రైతు సేవ కేంద్రాలలోని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించవలసిందిగా తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మినుము పంటను, పొగాకు నారులను పరిశీలించి రైతులకు తగు సూచనలు, సలహాలు అందించారు. నల్ల బర్లీ పొగాకు ఏ ఒక్కరైతు కూడా సాగు చేయరాదు అని తెలియచేయటం తెలియజేశారు. అన్నదాత సుఖీభవ కొరకు కొత్తగా అప్లికేషన్ పెట్టుకోవాలి అనుకునే రైతులు గ్రీవెన్స్ మాడ్యూల్ ఇచ్చిన వెంటనే తెలియచేస్తాము అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిఎ రుఫియా, అక్రమ్ పాల్గొన్నారు.

వీఆర్‌ఏలకు పే స్కేల్ అమలు చేయాలి

విశాలాంధ్ర-పామూరు : ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సహాయకులకు పే స్కేల్ అమలు చేయాలని, ప్రమోషన్లు, కారుణ్య నియామకాలు చేపట్టాలని అదనపు డ్యూటీలు రద్దు చేయాలని కోరుతూ పామూరు తాసిల్దార్ రామచంద్రుని వాసు దేవర రావుకు వీఆర్‌ఏల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. సంఘ కార్యదర్శి నారాయణమ్మ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుండి పోరాటాలు నిర్వహిస్తున్న వీఆర్‌ఏల సమస్యలు పట్టించుకోవడంలేదని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వీఆర్‌ఏలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఈఎస్‌ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, అక్రమ డ్యూటీ నుండి రద్దు చేయాలన్నారు. ఈ డిమాండ్ల సాధన కోసం భవిష్యత్తులో ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు రసూల్ బి ట్రెజరర్ షేక్ మస్తాన్ శ్రీను రమేషు వ్యవసాయ కరువు సంఘం నాయకులు కే మాల్యాద్రి, డి.కొండమ్మ ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.

ఔరంగాబాద్ గ్రామంలో గ్రామసభ

విశాలాంధ్ర-కంభం : స్వామిత్వ కార్యక్రమంలో భాగంగా గురువారం ఔరంగాబాద్ గ్రామంలో ఎంపీడీఓ వీరభద్రచారి గ్రామసభ నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతు మండలంలోని పలుగ్రామాల్లో స్వామిత్వ కార్యక్రమాలు నిర్వహణలో భాగంగా ప్రతి ఇంటిని, ఖాళీస్థలాలను కొలతలు చేపట్టి హద్దులునిర్ణయించే పనులు పూర్తి చేశామని అన్నారు. సెర్వేలో భాగంగా కొలతలు తీసుకున్న ప్రతి ఇంటి, స్థలం యొక్క హక్కు పత్రములు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడివో, పీఎస్‌లు సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పత్తి రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా దేవండ్ల శ్రీనివాస్



విశాలాంధ్ర-యర్రగొండపాలెం : పత్తి రైతుల సమస్యలపై ఈనెల 18న కర్నూలు జిల్లా, ఆదోనిలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సదస్సులో పత్తి రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా దేవండ్ల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మెమోరాండమ్‌లు తయారు చేసి పత్తి రైతుల చేత నవంబర్ 21,22,23, తేదీలలో సంతకాల సేకరణ చేసి 24వ తేదీన గ్రామ సచివాలయంలోని అధికారులకు అందజేయాలని తెలిపారు. పత్తి రైతులకు స్వామినాథన్ సిఫారసుల ప్రకారం మద్దతు ధర ప్రకటించి ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర క్వింటాకు రూ.12000 చెల్లించాలన్నారు. పత్తి దిగుమతి సుంకు తగ్గింపు జీఓను ఉపసంహరించాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు తెచ్చే పత్తికి రాష్ట్ర ప్రభుత్వం రవాణా చార్జీలు చెల్లించాలన్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) వద్ద నిల్వ ఉన్న సుమారు 2.5 లక్షల బేళ్ళను వెంటనే విక్రయించాలన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలపై ఉన్న జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్వింటా పత్తికి రూ.3000లు బోనస్ ఇచ్చి ఆదుకోవాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన పంటలకు పంటల బీమా వర్తింపు చెయ్యాలన్నారు.

సామాజిక మాధ్యమాలపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-సిఎస్ పురం : కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం 2025లో భాగంగా సామాజిక మాధ్యమాలపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. గురువారం కళాశాల ఆవరణంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులతో కలిసి ప్లకార్డ్స్ చూపిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ యువతలో సోషల్ మీడియా పట్ల పెరుగుతున్న వ్యసనం, సమాజంపై చూపుతున్న ప్రభావంపై అవగాహన కల్పించారు. చెడు వ్యసనాలకు పోకుండా, మంచి విషయాల కోసం మరియు సమాజ శ్రేయస్సు కోసం సోషల్ మీడియాను ఉపయోగించాలని కోరారు. ఈ ర్యాలీలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

బాలలకు బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర-పామూరు : బాలలకు రాజ్యాంగం కొన్ని హక్కులు కల్పించింది. హక్కులను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని మండల విద్యాధికారి పి.కోటిరెడ్డి అన్నారు. బాలల హక్కుల వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో భాగంగా ప్రపంచ బాలల హక్కుల దినోత్సవంను ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు గురువారం ఐసిడిఎస్, స్వయంకృషి సేవాసంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ కోటిరెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ గోళ్ల పద్మజలు మాట్లాడుతూ బాలలకు భారత రాజ్యాంగం కల్పించిన విద్యాహక్కు, రక్షణ హక్కు ,జీవించే హక్కు, అభిప్రాయం తెలిపే హక్కు, బాల కార్మిక నిర్మూలన హక్కుల గురించి తెలియజేశారు. ఎవరైనా బాలల హక్కులకు భంగం కలిగిస్తే అట్టివారి పై కఠిన చర్యలు తప్పవన్నారు.

కారుమంచి గ్రామ పంచాయతీలో గ్రామ సభ

విశాలాంధ్ర-టంగుటూరు : మండలంలోని కారుమంచి గ్రామ పంచాయితీలో గురువారం గ్రామ సభ నిర్వహించారు. ఒంగోలు క్లస్టర్ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ సుబ్బారావు హాజరై మాట్లాడుతూ కారుమంచి గ్రామ పంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద రాబోయే ఆర్థిక సంవత్సరం 2026-27 సంబంధించి కూలీలకు పనులు కల్పించుటకు, రెండవ గ్రామసభ నిర్వహించి పనులు గుర్తించడం జరిగిందన్నారు. ఎంపీడీవో దేవసేన కుమారి, సర్పంచ్ శ్రీనివాసరావు, ఏపీఓ మాచర్ల, క్లస్టర్ కోర్స్ డైరెక్టర్ రాజేష్, పంచాయతీ కార్యదర్శి స్వర్ణ కుమార్ ఉపాధి హామీ సిబ్బంది మరియు సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

'గుడిపూడి'కి అభినందనలు

విశాలాంధ్ర - పర్చూరు : విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ చైర్మన్ గుడిపూడి నారాయణ స్వామిని గురువారం విజయవాడ లోని సంక్షేమ శాఖ కార్యాల యంలో కూటమి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన వారిలో పర్చూరు నియోజకవర్గ యాదవ జేఏసీ కన్వీనర్ పాలేరు నాగరాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు నల్లగాడ్డి మల్లికార్జున నాయుడు, బిజెపి నాయకులు కేకేఎస్ వర్మ ఉన్నారు.

దుప్పట్లు వితరణ

విశాలాంధ్ర - అద్దంకి : మండలంలోని సింగరకొండ ప్రసన్నాంజనేయ దేవస్థానం వద్ద భక్తుల వసతి కోసం ఏర్పాటుచేసిన మారుతి భవన్లో భక్తులకు అవస రమైన దుప్పట్లను అద్దంకి పట్టణం కాకానిపాలెంకు చెందిన సందిరెడ్డి రమేష్ కొండలరావు గురువారం దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు చుండూరు మురళి సుధాకర్ ఈవో తిమ్మనాయుడుకు అందజేశారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు మద్ద ఆంజనేయులు, ఆకుల కోటేశ్వరరావు, వెంకటరత్నం పాల్గొన్నారు.

వేడుకగా అఖండ పడిపూజా మహోత్సవం



విశాలాంధ్ర - సంతమాగులూరు : పుట్టావారి పాలెంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి అఖండ పడిపూజ మహోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వ హించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు. ఈసందర్భంగా సంతమాగులూరు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, పుట్టావారిపాలెం సర్పంచ్ సన్నెబోయిన గురుయాదవ్, మాజీ ఎంపీపీ సన్నెబోయిన ఏడుకొండలు, దీక్షాపరులతో కలిసి మంత్రి గొట్టిపాటికి రాధాకృష్ణ చిత్ర పటాన్ని బహూకరించారు.

విద్యార్థులకు బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర-కొల్లూరు : గ్రంథాలయ జాతీయ వారోత్సవాలలో భాగంగా పలు పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గురువారం కొల్లూరు శాఖా గ్రంథాలయం, మండలపరిధిలోని అనంతవరం శాఖా గ్రంథాలయాలలో వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, ముగ్గులు, గేయాలాపన పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు వారోత్సవాలు ముగింపు సందర్భంగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, వైస్ సర్పంచి దూళిపూడి గోపాలకృష్ణ, గ్రంథాల యాధికారులు వై. రాంబాబు, జి. కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ పెట్టుకో... స్వీటు తీసుకో

విశాలాంధ్ర - కర్లపాలెం : హెల్మెట్ గురించి ప్రజలకు అవ గాహన కల్పించేందుకు వినూత్న విధానాలను ఎంచుకుంటున్నామని కర్లపాలెం రవీంద్ర తెలిపా రు. జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ ఆదేశాల మేరకు బాపట్ల రూరల్ సిఐ హరికృష్ణ ఆధ్వర్యంలో కర్లపాలెం ఎస్ఐ స్టేషన్ సిబ్బంది గురువారం కర్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి 216 పై సత్యవతిపేట సమీపంలో వినూత్న విధానంలో ప్రజలకు హెల్మెట్ గురించి అవగాహన కల్పించారు. ద్విచక వాహనాలపై ప్రయాణించే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు.

అన్నదాత సుఖీభవ నిధుల విడుదల



విశాలాంధ్ర - చీరాల రూరల్ : అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ రెండవ విడత నిధులు విడుదల కార్యక్రమం చీరాల నియోజకవర్గ స్థాయిలో చీరాల మండలంలోని బోయినవారి పాలెం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి టి చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ చీరాల నియో జకవర్గ స్థాయిలో 7368 రైతు కుటుంబాలకు రూ.4.60 కోట్ల నగదును నేరుగా రైతుల వ్యక్తిగత ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని వివరించారు. చీరాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కౌతరపు జనార్ధనరావు మాట్లాడుతూ చీరాల మండలంలో 4418 రైతు కుటుంబాలకు రూ.2.79 కోట్ల , వేటపాలెం మండలం పరిధిలో 2950 రైతు కుటుంబాలకు రూ. 1.81 కోట్ల నగదును రైతుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులు వ్యవసాయంలో సేంద్రీయ సాగు పద్ధతులను, ఆధునిక సాగు విధానాలను అలవర్చుకోవాలని అన్నారు. వ్యవసాయంలో డ్రోన్ల వాడకం, ప్రభుత్వం 90 నుంచి 100 శాతం రాయితీపై అందజేస్తున్న తుంపర, బిందు సేద్య పరికరాలను ఉపయోగించుకొని తక్కువ నీటితో ఎక్కువ దిగుబడులను పొందుతూ, అధిక ఆదాయాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీరాల సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు టి రత్న కుమారి, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్ చిట్టిబాబు, చీరాల మండల తహసిల్దార్ కె గోపికృష్ణ, చీరాల వేటపాలెం మండల వ్యవసాయ అధికారులు పి నిర్మలాదేవి, ఎం సరిత, చీరాల, ఆప్ కో చైర్మన్ సజ్జ హేమలత, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ కోటి మోహన్ కృష్ణ, స్థానిక నాయకులు గుద్దంటి చంద్రమౌళి, బోయిన కేశవులు, గూడూరు శివరామ ప్రసాద్, కొమ్మనబోయిన రజిని, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

కాపులు ఐక్యమత్యంతో ఎదగాలి

- రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు

విశాలాంధ్ర - రేపల్లె : కాపులు ఐక్యమత్యంతో మెలుగుతూ రాజకీయాలలో రాణించటానికి అంకితభావంతో ఒకే పార్టీని, ఒకే సిద్ధాంతాన్ని నమ్ముకుని ఉంటే రాజకీయ నాయకులుగా పాలకులుగా ఎదగటానికి మార్గం సుగమం అవుతోందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అంబటి రాంబాబు అన్నారు. గురువారం రేపల్లె మండలంలోని అరవపల్లి గ్రామంలో కార్తీక వన సమారాధన కాపు ఆత్మీయ సమావేశం నిర్వ హించారు. ముఖ్యఅతిథిగా హాజరైన అంబటి రాంబాబు మాట్లాడుతూ ఆ రోజుల్లో మహానాడు నిర్వహించి కాపులను విస్మరించటంతో అదే స్థలములో కాపునాయకులు శబదం చేసి కాపునాడు నిర్వహించి ఆనాటి ప్రభుత్వాన్ని కాపు జాతి చీల్చి చెండాడి గద్దె దింపి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బంపర్ మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్న కాపు జాతి రాజకీయాలను శాసించే దమ్ము, ధైర్యం ఉన్నవారే కాపు వర్గమని ఆయన అభివర్ణించారు. కాపులు ముఖ్యమంత్రి అవ్వాలనే కలను రానున్న కాలంలో సకారం చేసుకుందామని వ్యాఖ్యానించారు. అనంతరం అంబటి రాంబాబును కాపు నాయకులు, పెద్దలు దుశ్శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. సమావేశంలో వంగవీటి రంగ కుమార్తె వంగవీటి ఆష కిరణ్, మోపిదేవి శ్రీనివాసరావు, కమతం సాంబశివ రావు, బచ్చు హనుమంతరావు, గూడవల్లి బాబురావు, గూడ పాటి శ్రీనివాసరావు, దామెర్ల రాజా పాల్గొన్నారు.

వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

విశాలాంధ్ర - సంతమాగులూరు : ప్రమాదాల నివా రణకు, తీవ్రతరం కాకుండా ఉండేలా ప్రతి చోదకు దు హెల్మెట్ ధరించా లని సంత మాగు లూరు పోలీసు స్టేషన్ ఎస్సై ఎం. పట్టాభిరామయ్య సూచించారు. గురు వారం రాత్రి పుట్టావారిపాలెం కూడలిలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వారికి అవగాహన కల్పించారు. హెల్మెట్ వాడకం వలన కలిగే సేఫ్టీ గురించి వివరించారు. దీంతో పలువురు చోదకులు అందుబాటులో ఉన్న ఓ దుకాణంలో నూతనంగా హెల్మెట్లను కొనుగోలు చేశారు.

శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవస్థాన హుండీ ఆదాయం రూ.39,76,505

విశాలాంధ్ర - అద్దంకి : సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం హుండీని గురువారం దేవస్థానం అధికారులు లెక్కించారు. హుండీ ద్వారా రూ 39,76,505 రూపాయల ఆదాయం దేవస్థానానికి వచ్చినట్లు ఈవో తిమ్మనాయుడు తెలిపారు. 60 గ్రాములు బంగారం, 1540 గ్రాములు వెండి ఇతర ఫారెన్ కరెన్సీ కానుకల రూపంలో వచ్చినట్లు ఈవో తెలిపారు. కోటప్పకొండ దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరిగింది. దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ చుండూరి మురళి సుధాకర్, పాలకమండలి సభ్యులు లెక్కింపులో పాల్గొన్నారు.

మంత్రి గొట్టిపాటి చొరవ.. రైతుల్లో హర్షం

విశాలాంధ్ర - బల్లికురవ : మండలంలోని చెన్నుపల్లి అగ్రహారానికి సంబంధించిన భూముల రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా అకౌంట్లో నగదు పడపోవటంతో కొంత నిరాశ చెందారు. చెన్నుపల్లి అగ్రహారానికి చెందిన రైతులు ముక్తేశ్వరం, చెన్నుపల్లి ,సూర్యపల్లి, బుసవారిపాలెం, రామాంజనేయపురం, మక్కినవారిపాలెం గ్రామాలలో సుమారు 5000 ఎకరాలు భూమి వ్యవసాయం చేసుకుంటూ ఉన్నారు ఈ పథకం కింద లబ్ధిదారులకు జమకాని విషయాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి స్థానిక టిడిపి నాయకులు తీసుకుని వెళ్లారు. మంత్రి సీఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించిన సీఎం గురువారం చెన్నుపల్లి అగ్రహారం రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా లబ్ధిదారులకు ఎకౌంట్లో మొదటి విడత రెండో విడత మొత్తం కలిపి గురువారం డబ్బులు విడుదల చేయడం జరిగింది. దీంతో చెన్నుపల్లి అగ్రహారం రైతులలో పండగ వాతావరణం నెలకొంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ,రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. చెన్నుపల్లి మాజీ సర్పంచ్ గొట్టిపాటి శంకర్, గొట్టిపాటి కిషోర్ చౌదరి, దివ్వే రామాంజనేయులు, యాగంటి సింగరయ్య, మాజీ టిడిపి మండల అధ్యక్షుడు ఇశ్రాయేలు, అట్లూరి నాగేశ్వరరావు, బల్లికురవ మండల తెలుగు యువత గంగవరపు కాశీరావు తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహ నిర్మాణ దరఖాస్తులకు ఆహ్వానం

విశాలాంధ్ర - చీరాల : నూతన గృహ నిర్మాణానికి దరఖాస్తులు సమర్పించుకోవాల్సిన గడువు ఈ నెల నవంబర్ 30తో ముగియనుందని వేటపాలెం మరియు చీరాల మండలాల ప్రజలకు చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముఖ్య గమనిక విడుదల చేసింది. పక్కా గృహం లేని ప్రతి కుటుంబం తప్పనిసరిగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొంది. గ్రామ సచివాలయాల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రస్తుతం గ్రామాల్లో గృహాలపై సర్వే నిర్వహిస్తున్నారు. పక్కా ఇళ్లు లేని వారు తమ వివరాలు ఈ సర్వేలో నమోదు చేయాల్సిందిగా ప్రజలకు సూచించారు. గడువు తేదీ సమీపిస్తున్నందున ఎవరూ ఈ అవకాశాన్ని కోల్పోకుండా జాగ్రత్తపడాలని అధికారులు సూచించారు.దరఖాస్తుల ప్రక్రియ, వివరాలు, అవసరమైన సహాయం కోసం గృహ నిర్మాణ సంస్థ వేటపాలెం ఏఈ శ్రీనివాసరావు ఫోన్ నెంబర్ 7093930877, చీరాల మండల ఏఈ సుబ్బారావు ఫోన్ నెంబర్ 7093930877 లను సంప్రదించవచ్చని తెలిపారు.

కార్యకర్తలను పరామర్శించిన ఆశోక్

విశాలాంధ్ర - బల్లికురవ : బల్లికురవ మండలంలో గురువారం వైదన గ్రామంలో వైసీపీ కార్యకర్త నాగిపోవు ఏసుదాసు ఇటీవల మృతి చెందడంతో గురువారం పెద్దకర్మ హాజరై ఏసుదాసు కుటుంబానికి పరామర్శించారు. అలాగే వైసిపి యువ నాయకుడు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న అద్దగిరి బలరాం ఇంటి వద్దకు వెళ్లి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసిపి మహిళా కార్యకర్త నాగిపోగు దయామని కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. బల్లికురవ వైసిపి పార్టీ కన్వీనర్ దేవినేని కృష్ణ కూకట్లపల్లి సర్పంచ్ ఇప్పల అయ్యప్పరెడ్డి,వైదన పంచాయతీ వైస్ సర్పంచ్ కాసా రాంబాబు, నాయకులు మేడ దుర్గ బొమ్మిశెట్టి.బ్రహ్మయ్య తదితరున్నారు.

22న మార్టూరులో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర - మార్టూరు : మండల కేంద్రం మార్టూరులోని శ్రీ హర్షిణి విద్యాసంస్థల ఆవరణలో ఈనెల 22వ తేదీ శనివారం నిరుద్యోగ యువతీ,యువకుల కోసం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ గడ్డం ఆంజనేయులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొననున్న ఈ జాబ్ మేళాలో 18 బహుళ జాతి సంస్థల ప్రతినిధులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు తమ బయోడేటా తో జాబ్ మేళాకు హాజరై అవకాశాన్ని వినియోగించు కోవాల్సిందిగా ఆయన కోరారు.

విద్యార్థులకు హక్కులపై అవగాహన

విశాలాంధ్ర - మార్టూరు : విద్యార్థులు తమ హక్కుల గురించి తప్పనిసరిగా తెలుసుకోవాలని వాటితో పాటు బాధ్యతల పట్ల కూడా అవగాహన కలిగి ఉంటే మెరుగైన పౌరులుగా ఎదుగుతారని బాపట్ల జిల్లా సర్వ శిక్ష అభియాన్ కో-ఆర్డినేటర్ సత్యసాగర్ అన్నారు. బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా మార్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు బాల్య వివాహాల నివారణ, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, వ్యక్తిగత పరిశుభ్రత, మత్తుపదార్థాల వ్యసనాలకు దూరంగా ఉండటం, పోలీస్ హెల్ప్ లైన్- 100, చైల్డ్ లైన్10 98 తదితర అంశాల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రూత్ మేర్సీ జాయ్, సి ఆర్ పి రామారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

నగరేశ్వర స్వామికి అన్నాభిషేకం

విశాలాంధ్ర - అద్దంకి : పట్టణంలోని విద్యావాసిని సమేత నాగేశ్వర స్వామి ఆలయంలో గురువారం కార్తీక మాసం అమావాస్య సందర్భంగా ఆలయ అర్చకులు సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో అర్చక బృందం సభ్యులు నగరేశ్వర స్వామికి అన్నాభిషేకం నిర్వహించారు. మాలాధారణ స్వాములు భక్తులు అన్నాభిషేకాన్ని పంచ హారతులను తిలకించి నగరేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

నిందితుడిని పట్టించిన ల్యాప్‌టాప్

- 8 సంవత్సరాల తర్వాత మర్డర్ కేసుని ఛేదించిన అమెరికా పోలీసులు
- కుమారుడిపై నింద తొలగిపోడంతో హర్షం వ్యక్తం చేసిన తల్లి శివపార్వతి

విశాలాంధ్ర - పర్చూరు : నిందితుడిని పట్టించడంలో ఓ ల్యాప్ టాప్ కీలకంగా మారింది. మర్డర్ జరిగిన 8 సంవత్సరాల తర్వాత అమెరికాలోని న్యూజెర్సీ పోలీసులు మర్డర్ కేసుని ఛేదించారు. ల్యాప్ టాప్ మీద ఉన్న వేలిముద్రల సహాయంతో నిందితుడిని కటకటాల వెనక్కి పంపించటానికి సిద్ధమయ్యారు. తన కుమారుడిపై పడిన హత్యా నింద తొలగిపోడంతో తల్లి నర్రా శివపార్వతి హర్షం వ్యక్తం చేశారు. పూర్తి వివరాల్లోకి వెళితే... బాపట్ల జిల్లా పర్చూరు మండలం తిమ్మరాజుపాలెం గ్రామానికి చెందిన నర్రా సుబ్బారావు, శివపార్వతీ దంపతుల కుమారుడి హనుమంతరావు, బీటెక్ వరకు చదివి 15 సంవత్సరాల క్రితం హైదరాబాద్ లోని కాగ్నిజెంట్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా చేరాడు. అక్కడే విజయవాడ సమీపంలోని తాడిగడపకు చెందిన శశికళ అనే అమ్మాయిని ప్రేమించి వివాహం చేసుకున్నాడు. వారికి అనీష్ సాయి అనే కుమారుడు జన్మించాడు. 2012లో కాగ్నిజెంట్ కంపెనీ తరపున ఉద్యోగ రీత్యా హనుమంతరావు అమెరికాలోని న్యూజెర్సీకి వెళ్ళాడు. అక్కడ 2017లో శశికళ, ఆమె కుమారుడు అనీష్ సాయి ఇద్దరు ఇంట్లో దారుణ హత్యకు గురయ్యారు. హనుమంతరావుపై అనుమానంతో అతన్ని అదుపులోకి తీసుకున్న న్యూజెర్సీ పోలీసులు విచారణ చేపట్టారు. అన్ని కోణాల్లో విచారించి అతన్ని నిర్దోషిగా తేల్చారు. కుమారుడిపై హత్యా నిందపడటంతో తిమ్మరాజుపాలెంలోని తల్లిదండ్రులు ఆవేదన చెందారు. దిగులుతో కొంతకాలానికి తండ్రి సుబ్బారావు మృతి చెందారు. తల్లి బాధ వర్ణనాతీతం. కేసు విచారణను కొనసాగించిన న్యూజెర్సీ పోలీసులు హనుమంతరావుతో పాటు అదే కంపెనీలో పనిచేస్తున్న అతని స్నేహితుడు చెన్నైకి చెందిన నజీర్ హమీద్‌ని అనుమానించారు. విచారణకు రావాలని అతన్ని న్యూజెర్సీ పోలీసులు ఆదేశించినా వెళ్ళక పోవడంతో అతనిపై దృష్టి సారించారు. అక్కడి స్థానిక కోర్టు ద్వారా అనుమతి పొంది కంపెనీ ద్వారా నజీర్ హమీద్ ల్యాప్ టాప్ ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ల్యాప్ టాప్ పై ఉన్న వెలిముద్రలను డీఎన్ఏ టెస్ట్ ద్వారా నజీర్ వహిద్ ని నిందితుడిగా తేల్చారు. నిందితుడి సమాచారాన్ని తిమ్మరాజుపాలెంలోని హనుమంతరావు తల్లికి అందించారు. కుమారుడిపై హత్యా నింద తొలగి పోవడంతో తల్లి శివపార్వతి హర్షం వ్యక్తం చేశారు. కోడల్ని, మనవడిని పోగొట్టుకొని నరక యాతన పడినట్లు ఆమె తెలిపారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని కోరారు.

హనుమంతురావు పై ఉన్న నిందారోపణ తొలగిపోవడంతో గ్రామస్తులు, బంధువులు హర్షం వ్యక్తం చేశారు.

22న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - సంతమాగులూరు : మండల ప్రజా పరిషత్ సాధారణ సమావేశాన్ని నిర్వహించనున్నట్టు ఎంపీడీవో జ్యోతిర్మయి గురువారం తెలిపారు. ఈనెల 22న ఉదయం 11గంటలకు ఎంపీపీ ఎనుబర్ల యల్లమంద అధ్యక్షతన జరుగు తుందని పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఆయా శాఖల అధికారులు తప్పనిసరిగా అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర నివేదికతో రావాలని ఆదేశించారు. అదే విధంగా ఎంపీటీసీలు, సర్పంచులు హాజరు కావాలని కోరారు.

దేవాలయాల్లో భద్రతా ఏర్పాట్లు చూసుకోవాలి: సీఐ

విశాలాంధ్ర - అద్దంకి : దేవాలయాలలో భద్రత ఏర్పాటు చేసుకోవాలని సిఐ సుబ్బరాజు తెలియజేశారు. గురువారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల దేవాలయాలలో దొంగతనాలు జరుగుతున్నట్లు తెలిపారు. ముందస్తు జాగ్రత్తగా దొంగతనాలను అరికట్టేందుకు దేవాలయాల ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. దేవతామూర్తులకు సంబంధించిన విలువైన ఆభరణాలును భద్రపరచుకోవాలన్నారు. హుండీల కానుకలను ఎప్పటికప్పుడు లెక్కించి బ్యాంకులలో భద్రపరచుకోవాలన్నారు. అనుమానిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

22న గ్రామసభలు

విశాలాంధ్ర - అద్దంకి : జాతీయ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులకు సంబంధించి ఈనెల 22న మండలంలో అన్ని పంచాయతీలలో గ్రామ సభలో నిర్వహిస్తున్నట్లు ఏపీవో కోటేశ్వరి గురువారం తెలిపారు. మండలంలో 10349 మంది ఉపాధి కూలీలకు జాబు కార్డులు ఉండగా వారిలో వివిధ కారణాలతో 960 మంది జాబ్ కార్డులను తొలగించినట్లు తెలిపారు. తొలగించిన జాబ్ కార్డుల వారి వివరాలను గ్రామ సభలలో ప్రదర్శిస్తామన్నారు. తొలగించిన వారిలో అర్హత ఉన్న కూలీలు జాబ్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఇళ్ల నిర్మాణం కోసం 30 లోపు దరఖాస్తు చేసుకోండి

ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మరొక అత్యుత్తమ పథకానికి శ్రీకారం చుట్టబోతుందని స్థానిక ఎమ్మెల్యే వేగేసేన నరేంద్రవర్మ చెప్పారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హత కలిగి ఇల్లు లేకుండా ఇల్లు నిర్మించు కోవడానికి సిద్ధంగా ఉన్నవారందరూ సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ని సంప్రదించి జియో టాకింగ్ చేసుకోవాలని కోరారు.గత ప్రభుత్వంలో అప్లై చేసుకున్న ధరఖాస్తులు అన్నీ కూడా రద్దు చేయబడినట్లు తెలిపారు. ఈ నెల 30 వ తేదీ లోపు ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని తెలిపారు. రానున్న రెండూ లేదా మూడు సంవత్సరాలలో అర్హులైన వారందరికీ కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నుంచి సుమారు రూ.2.30 లక్షలు అదేవిధంగా డ్వాక్రా సంఘాల ద్వారా పావలా వడ్డీకే లక్ష రూపాయలు అందజేస్తారని మొత్తంగా రూ.3.50 లక్షల వరకు లబ్ధిదారులకి వచ్చే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారని వాటి గురించి త్వరలోనే వివరాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అర్హులైనటువంటి ప్రతి ఒక్కరు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు, నాటకరంగ రాష్ట్ర డైరెక్టర్ మందపాటి ఆంద్రేయ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణం కాపాడిన హెల్మెట్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఇసుప కమ్మేలతో వెళ్తున్న ట్రాక్టర్‌ను ద్విచక్ర వాహనదారుడు ఢీకొని స్వల్ప గాయాలతో బయటపడ్డ సంఘటన గురువారం ఉదయం చీలు రోడ్డు సెంటర్లో చోటు చేసుకుంది. పిట్టలవానిపాలెం మండలం చందోలు రెడ్డిపాలెంకు చెందిన చేబ్రోలు మోహన్‌రావు వెదుళ్ళపల్లిలో పూలుకొనేందుకు వెళ్తున్న తరుణంలో చీలురోడ్డు సెంటర్ వద్ద బాపట్ల వ్యవసాయ పరిశోధన కేంద్రం చెందిన ట్రాక్టర్ ఇనుప కమ్మేలను వేసుకొని వస్తూ సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహం వద్ద వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల వైపు మలుపు తిప్పుతుండగా వెనుక వస్తున్న ద్విచక్ర వాహనదారుడు చేబ్రోలు మోహన్‌రావు వెనక కూర్చున్న తుమ్మాటి సురేష్ మోహన్‌రావు ఇరువురు కింద పడిపోయారు. మోహన్‌రావు తలకు హెల్మెట్ ధరించి ఉండటంతో హెల్మెట్‌కు తగిలి ఒక్కసారిగా కిందపడి స్వల్ప గాయాలయ్యాయి. హెల్మెట్ లేకున్నట్లయితే పెను ప్రమాదమే జరిగి ఉండేదని స్థానికులు చెప్పుకొచ్చారు. ట్రాక్టర్ డ్రైవర్ బాధితుల వద్దకు వచ్చి ప్రథమ చికిత్స అందించేందుకు తీసుకువెళ్లారు.

ఫెన్సింగ్ పోటీల్లో హైవెండ్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర - కర్లపాలెం : కర్లపాలెంలోని హైవెండ్ హైస్కూల్‌కు చెందిన ఇరువురు విద్యార్థులు పిట్టు భానుచంద్రారెడ్డి,చుండూరు శరవాణిలు గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో ఈ నెల 18 తేదీన జరిగిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఫెన్సింగ్ పోటీలలో హైవెండ్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికయ్యారని హైవెండ్ హైస్కూల్ డైరెక్టర్ పెదమల్లు చాందిని తెలిపారు. భానుచంద్రారెడ్డి శరవాణి పిఈటీ వీరశేఖర్‌లను హైవెండ్ ప్రాంగణంలో అభినందించారు. ఎండి బొద్దు సాయి మహేంద్ర బాబు, చైర్మన్ ఉదయచంద్రరావు, డైరెక్టర్స్ వెంకటజ్యోతి, ఆంజనేయ ప్రసాద్ ఉపాధ్యాయులున్నారు.

ప్రధాన మంత్రి అవార్డు బాపట్ల జిల్లాకు రావాలి

కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో కేంద్ర ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేసి జిల్లాకు ప్రధానమంత్రి అవార్డు వచ్చేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. గురువారం రాత్రి జిల్లా కలెక్టరేట్‌లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు హాల్ నందు ప్రధానమంత్రి అవార్డులకు సంబంధించి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2026 ఏప్రిల్ 1 ప్రధానమంత్రి అవార్డు అందజేయడం జరుగుతుందని. దేశంలో 747 జిల్లాల కలెక్టర్లు ప్రధాన మంత్రి అవార్డుకు దరఖాస్తులు చేస్తారని తెలిపారు. అందులో భాగంగా ప్రధానమంత్రి అవార్డుకు జిల్లా నుండి దరఖాస్తు చేయడం జరుగుతుందని తెలిపారు. హర్ ఘర్ జల్ యోజన, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ) ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (అర్బన్), మిషన్ ఇంద్రధనుష్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన, స్వనిధి కిసాన్ క్రెడిట్ కార్డ్ కెమ్ (రైతులు) ప్రధాన మంత్రి మాతృ అందన యోజన. -విశ్వకర్మ, ప్రధాన మంత్రి పోషణ యోజన, ముద్రా యోజన, 11 పథకాలు జిల్లాలో సంతృప్త విధానాన్ని ఊహించే మిశ్రమ పథకాలు జిల్లా లో పూర్తి స్థాయి లో అములు జరిగేలా సంబందిత శాఖాధికారులు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి యం హెచ్ ఓ. డాక్టర్ విజయమ్మ, సి పిఓ. ఏ ఎస్ రాజు, పిడిలు, ఐసిడి ఎస్, గృహ నిర్మాణ సంస్థ రాధమాదవి, వెంకటేశ్వరరావు, గ్రామ వార్డుల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విజ్ఞానాన్ని పెంచుకోవాలి:ఎంఈఓ

విశాలాంధ్ర-పెద్దారవీడు : గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని విజ్ఞానాన్ని పెంచుకోవాలని ఎంఈఓ శ్రీనివాసులు అన్నారు. గురువారం స్థానిక శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ముగింపు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దారవీడు గ్రామ సర్పంచి దుగ్యం చెన్నమ్మ, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు హాజరై గ్రంథాలయాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ తెలుగు టీచర్స్ శ్రీనివాసులురు, లింగయ్య, కసురుపేట స్కూల్ టీచర్స్ పద్మావతి, ఝాన్సీ, జెన్కో ఎలక్ట్రిసిటీ బోర్డులో పనిచేస్తున్న ఇంజనీర్ బాల అంకిరెడ్డి, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు డి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముందుగా పిల్లలు పద్యాలు పాటలు కవితలు చెప్పడం జరిగినది. అనంతరం బహుమతులు ప్రదానం చేయడం జరిగింది.

80 శాతం సబ్సిడీపై డ్రోన్ పంపిణీ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని నాగంపల్లి గ్రామంలో గొట్లగట్టు కెనరా బ్యాంక్ వారి సహకారంతో 10 లక్షల విలువచేసే డ్రోన్ 80 శాతం సబ్సిడీపై గ్రామంలోని తిరుమల కిసాన్ గ్రూప్ సభ్యులకు గురువారం అందజేశారు సబ్సిడీ 80 లక్షల పోగా రెండు పాయింట్ ఎనిమిది లక్షలు రైతులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే ప్రకాష్ రావు గొట్లగట్టు కెనరా బ్యాంకు మేనేజర్ రమేష్ ఏఈఓ విక్రమ్ గ్రామ వ్యవసాయ సహాయకులు గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ కమిషనర్‌ను కలసిన యారవ

విశాలాంధ్ర-పామూరు : రాష్ట్ర వ్యవసాయ శాఖ కమీషనర్ విజయవాడలో తన కార్యాలయంలో గురువారం కనిగిరి ఏఎంసీ యారవ రమా శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

మద్రిపూడి పరిధిలోకి గిరి

విశాలాంధ్ర-మద్రిపూడి : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మృదులగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని మద్రిపూడి మండల దేవాదాయ సముదాయంలో చేరుస్తున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయని మంత్రి డోల వీరాంజనేయ స్వామి ప్రకటించారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి మరియు జిల్లా కలెక్టర్ రాజాబాబు కృషితో నాలుగు కోట్లు డీఎంకే నిధులు విడుదలయ్యాయన్నారు. మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. 26వ తేదీన ఘాట్ రోడ్ నిర్మాణానికి మూడున్న లక్షలతో దేవాలయపున నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదన పంపినట్లు తెలిపారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - వెలిగండ్ల : గ్రంథాలయ 58వ వారోత్సవాలు బుధవారంతో ముగిశాయి ఈ క్రమంలో గ్రంథ పాలకుడు ఆళ్ల భాస్కర్ మండలంలోని ప్రాథమిక పాఠశాల సాయి వికాస్ స్కూల్ కస్తూర్బా గాంధీ పాఠశాల శ్రీకృష్ణ అప్పర్ ప్రైమరీ స్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు కుర్చీలాట డ్రాయింగ్ స్కిప్పింగ్ పోతుల నిర్వహించారు ఈ సందర్భంగా ఎంఈఓ దాసు ప్రసాద్ చేతుల మీదుగా గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేస్తూ ఆయన మాట్లాడుతూ బిడ్డ విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయానికి రావడం పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని గ్రంథాలయాల్లోని పుస్తకాలు చదివి ఎంతోమంది ఉన్నత శిఖరాలను అధిరోహించారని అన్నారు. అనంతరం ఎంఈఓ దాసు ప్రసాద్ ను గ్రంథ పాలకుడు ఆళ్ల భాస్కర్ సాల్వాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ ఓ శ్రీరాం సుశీల ప్రధానోపాధ్యాయులు ఉమాపతి డి వెంకటేశ్వర్ రెడ్డి మేరీ సుబ్బలక్ష్మి ధనలక్ష్మి రజిత అనిత కేరళ మేడం విద్యార్థులు పాల్గొన్నారు.

పేస్‌లో 'ఎలక్ట్రిక్ వెహికిల్స్‌పై సాంకేతిక వర్క్‌షాప్'

విశాలాంధ్ర- ఒంగోలు: స్థానిక పేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో బీటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్న ట్రిపుల్ ఈ విద్యార్థుల కోసం ఈనెల 18 నుండి 20 వరకు ఎలక్ట్రికల్ వెహికల్ టెక్నాలజీ అండ్ అప్లికేషన్స్ అనే అంశంపై అనే మూడు రోజుల ప్రత్యేక సాంకేతిక వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ వర్క్‌షాప్‌కు ప్రధాన వనరుల వ్యక్తిగా హైదరాబాద్ కు చెందిన హెచ్ ఐ ఈ ఈ ఎంపోరింగ్ ఇంజనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ టెక్నికల్ మేనేజర్ మిస్టర్ మంజునాథ్ కులకర్ణి పాల్గొన్నారు. ఆయన ఎలక్ట్రిక్ వెహికిల్స్ నిర్మాణం, ఇవి పవర్‌ట్రైన్ ఆర్కిటెక్చర్, మోటార్ అండ్ కంట్రోలర్ టెక్నాలజీలు, బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ , ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మరియు ఇవి సేఫ్టీ ప్రమాణాలపై విద్యార్థులకు లోతైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించారు. ప్రాక్టికల్ సెషన్లలో విద్యార్థులు ఇవి మోడల్ అనాలిసిస్, సిమ్యులేషన్ టూల్స్ వినియోగం, మరియు రియల్‌టైమ్ అప్లికేషన్ స్టడీలను అనుభవించి పరిశ్రమ ఆధారిత నైపుణ్యాలను అభివృద్ధి చేసుకున్నారు. ఈ సందర్భంగా సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ, ఎలక్ట్రిక్ వెహికల్ టెక్నాలజీ భవిష్యత్ మొబిలిటీకి కేంద్ర బిందువుగా నిలుస్తుందని, ఇటువంటి వర్క్‌షాప్‌లు విద్యార్థుల పరిశ్రమ అవగాహనను పెంపొందించడంలో కీలకమని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి.కె. మూర్తి మాట్లాడుతూ, విద్యార్థులు ఇవి టెక్నాలజీలో ఆవిష్కరణాత్మక ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి విభాగాధిపతి బి. నాగరాజు, వర్క్‌షాప్ కోఆర్డినేటర్లు మిస్టర్ కె. సౌజన్ కుమార్, మిస్టర్ పి. ఆరోన్ లూథర్, మరియు ట్రిబుల్ ఈ విభాగ అధ్యాపక బృందం కీలక పాత్ర పోషించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు సెయింట్ మార్క్స్ విద్యార్థులు

విశాలాంధ్ర-పామూరు : ఉమ్మడి ప్రకాశం జిల్లా 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-14 ,అండర్-17 బాలురు మరియు బాలికల బాస్కెట్బాల్ రాష్ట్రస్థాయి ఎంపికకు కందుకూరు టిఆర్ఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు నిర్వహించబడిన పోటీలలో స్థానిక సెయింట్ మార్క్స్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. షేక్ దావూద్ ఇస్మాయిల్ అండర్- 17, షేక్ ఆయేషా తస్లీమ్ అండర్ -14 రాష్ట్రస్థాయి పోటీలకు ప్రకాశం జిల్లా టీంకు ఎంపికైన విద్యార్థులను సిఐ మాకినేని శ్రీనివాసరావు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు నైపుణ్యం, సాధన, క్రీడా స్ఫూర్తి ,అంకిత భావం కలిగి ఉండాలని, రాష్ట్రస్థాయిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్ యం.జయ కుమార్ పాల్గొన్నారు.

నేడు క్లీన్ అండ్ గ్రీన్ అంబాసిడర్స్ కార్యక్రమం

విశాలాంధ్ర- కురిచేడు : శుక్రవారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు క్లీన్ అండ్ గ్రీన్ అంబాసిడర్ కార్యక్రమం నిర్వహించబడుతుందని మండల అభివృద్ధి అధికారి పి సత్యప్రసాద్ గురువారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. మండలంలో ఉన్న 14 పంచాయతీ గ్రామాలు గ్రీన్ అంబాసిడర్ గ్రీన్ కార్డులు, విజువల్స్ తో క్లీన్ విలేజ్ గా తీర్చిదిద్దటంలో భాగంగా జిల్లా మొత్తం మండల ప్రధాన సచివాలయం కార్యాలయాలలో క్లీన్ అండ్ గ్రీన్ అంబాసిడర్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఉన్నతాధికారుల ఆదేశాలతో నేడు కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు.

ఎస్టీ హాస్టల్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-పుల్లలచెరువు : పుల్లల చెరువు మండల కేంద్రంలోని ఎస్టీ హాస్టల్ మురికి మల్ల ఆశ్రమ పాఠశాలలో గురువారం డిటి డబ్ల్యూ లోతేటి వరలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా వసతి గృహంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. సిబ్బంది హాజరు, విధి నిర్వహణపై సమగ్రంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి హాస్టల్ పరిసరాలను పరిశీలించిన వరలక్ష్మి అక్కడి పరిశుభ్రత, వంటశాల పరిస్థితులు, విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతపై విచారణ జరిపారు. విద్యార్థుల విద్యాభ్యాసం, హాస్టల్‌లో లభిస్తున్న సౌకర్యాలు, ఎదురవుతున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల చదువు పట్ల ఆసక్తి, సామర్థ్యాలపై కూడా సమీక్ష చేపట్టారు. పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆమె కోరారు. సిబ్బంది తమ తమ బాధ్యతలను క్రమం తప్పకుండా నిర్వర్తించాలని, విద్యార్థుల ఆరోగ్యం, నివాసం, చదువు విషయంలో నిర్లక్ష్యం చోటు చేసుకోరాదని ఆమె ఆదేశించారు. హాస్టల్ నిర్వహణలో లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని హాస్టల్ వార్డెన్‌కి సూచించారు.

ముగింపు గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-కురిచేడు : గ్రంథాలయం శాఖ నందు 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథ పాలకురాలు ఎల్ సుమతి అధ్యక్షతన గురువారం ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి వస్త్రామ్ నాయక్, స్పెషల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ విజయకుమార్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు జెబి రామారావు, అధ్యక్షులు ఇందూరి వెంకట నర్సిరెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు వాణి, కిరణ్ కుమారి, కృష్ణవేణి, మహేశ్వరీ, రామలక్ష్మి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వస్త్రం నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు కనీసం వారానికి ఒక పుస్తకం చదవాలని లక్ష్యంగా పెట్టుకుని పుస్తకాలను చదివి చాలా మంది ఉన్నత శిఖరాలు చేరుకున్నారని, ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియ జేశారు. ఈ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండల పరిధిలోని చందోలు శాఖ ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని గురువారం ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి కొడాలి మస్తాన్‌రావు మాట్లాడుతూ పుస్తక పఠ నంతో ప్రశ్నించే తత్వం, ఆలోచనా శక్తి పెంపొందుతాయని అన్నారు. వివిధ రకాల క్రీడా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వారోత్సవాలను విజయవంతం చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాత్రికేయులకు గ్రంథాలయ అధికారి కొడాలి మస్తాన్ రావు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్, ఇండియన్ బ్లూమ్స్, ఆదర్శ స్కూల్‌ల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాపట్లలో...

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజల జీవన వికాసం సమాజిక పురోగతికి గ్రంథాలయాలు సోపానాలుగా నిలుస్తాయని, గ్రంథాలయ విశిష్ఠతను నేటి తరానికి చాటి చెప్పి ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం చేసేందుకు కృషి చేయాలని మేధస్సు పెరుగుతుందని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. 58వ జాతీయ గ్రంథాల వారోత్సవాల సందర్భంగా స్థానిక ఆఫీసర్ క్లబ్ గ్రంథాలయంలో గురువారం ఏర్పాటు చేసిన వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గ్రంథాలయ సభ్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మార్టూరులో....

విశాలాంధ్ర - మార్టూరు : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా గురువారం మార్టూరులో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రంథ పాలకరాలు ఏ. శకుంతల ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక పాఠశాలలో 60 మంది బాలబాలికలకు చిత్రలేఖనం, కథలు చెప్పడం, వ్యాసరచన తదితర పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేశారు. ప్రధానోపాధ్యాయుడు దొప్పలపూడి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నిజాంపట్నంలో....

విశాలాంధ్ర - నిజాంపట్నం : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, ఖోఖో, రన్నింగ్, కబడ్డీ, లెమన్ స్పూన్, స్కిప్పింగ్ వంటి వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గురువారం జరిగిన వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ నిజాంపట్నం చైర్మన్ కె.గౌరీ శంకర్, గ్రంథాలయ కమిటీ మెంబర్స్ తాజుద్దీన్, కొల్లిపర శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాపట్లటౌన్‌లో....

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : గ్రంథాలయాలు సాహిత్య బండాగారాలని, వాటిలో పొందుపరచబడిన గ్రంథాలను చదవడం ద్వారా సాహిత్య సంపదను పెంపొందించుకొని ఉత్తమ కవులుగా రాణించవచ్చని బాపట్ల జిల్లా రచయితల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు తిమ్మన శ్యామ్ సుందర్ అన్నారు. నిత్య పఠనం, పరిశీలన ద్వారా నిరుద్యోగ యువత అపార విజ్ఞానాన్ని సముపార్జించుకొని ఉన్నతోద్యాగాలను సాధించుకు నేందుకు గ్రంథాలయాలే అత్యుత్తమ వేదికలన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పఠనాభిలాష క్రమక్రమంగా తరిగిపోతున్న ప్రస్తుత దశలో ప్రజలు మొబైల్‌ఫోన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని చరవాణి సమాచారం కంటే గ్రంథాలలో లభించే విజ్ఞానమే విశ్వసించదగినదన్నారు. కవి సమ్మేళనంలో రావూరి నరసింహ వర్మ, జి.వి. లక్కాకుల వెంకట రావు, ప్రత్తిపాటి సుభాషిణి, షేక్ బాబావలి, ఆక్సీ, పులివర్తి నాంచారయ్య, మాల్యాద్రి, లోహియా, షేక్ మస్తాన్ వలి తదితర కవులు పాల్గొని స్వీయ వచన కవితా గానంతో అలరించారు. ప్రముఖ పద్య కవి పోలాసం వీరాంజనేయులు కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. అనంతరం శాఖా గ్రంథాలయ పాలకులు శివాజీ గణేశన్‌ను కవులు ఘనంగా సత్కరించారు. గ్రంథాలయంలో ప్రతి నెల ఒక సాహిత్య సమావేశాన్ని నిర్వహించుకునేందుకు అంగీకరించారు. నూతన గ్రంథాలయ భవన నిర్మాణం సాధ్యమైనంత త్వరగా పూర్తవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

రేపల్లెలో....

విశాలాంధ్ర - రేపల్లె : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా రేపల్లె శాఖ గ్రంథాలయంలో వారోత్సవాల ముగింపు కార్యక్రమం గురువారం గ్రంథాలయములో బహుమతి ప్రధానం జరిగింది. నేతాజీ పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులైన శివరామకృష్ణ, బాపూజీ

ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ లక్ష్మీనారాయణ, ఆర్కేస్కూల్ పిటి మాస్టర్ ఉషశ్రీ, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. 58వ జాతీయ గ్రంథాలయం ఉత్సవాలను విజయవంతం చేసిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఇన్చార్జ్ కట్ట స్వాతి కుమార్, గ్రంథాలయ ఉద్యోగులు బీ.జగన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

చీరాలలో...

విశాలాంధ్ర - చీరాల : చీరాల శాఖా గ్రంథాలయంలో నవంబర్ 14 నుండి 20 వరకు నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవ పోటీలలో వేటపాలెం జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజయపతాక ఎగురవేశారు. గ్రంథ పాలకులు అంగలకుడితి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో చీరాల నియోజకవర్గంలోని పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. డ్రాయింగ్, పాటలు, చదరంగం వంటి విభాగాల్లో వేటపాలెం జడ్పి గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులు అత్యధిక స్థానాలు సాధించారు. డ్రాయింగ్ పోటీల్లో యు. సతీష్, సిహెచ్. అక్షిత, ఆర్. లావణ్య వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందారు. పాటల విభాగంలో టి. సమన్విత, బైనా. శ్రీకా, పునుగు సుధా నాగశ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. బాలికల చదరంగం విభాగంలో యు.వేదనవ్య, పునుగు సుధా నాగశ్రీ ప్రథమ,ద్వితీయ స్థానాలు కైవసం చేసుకు న్నారు. బాలుర చదరంగంలో జి.సుశాంత్ చక్రి,జి.పవన్ గణేష్ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. డ్రాయింగ్ విభాగంలో బి.వైష్ణవి, ఎన్.పూజిత కన్సొలేషన్ బహుమతులు అందుకున్నారని ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ఉమ్మిటి వేణుగోపాలరావు వెల్లడించారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చీరాల మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. విజేతలకు గైడ్ టీచర్‌గా ముంజూలూరి సునీత సేవలందించారు. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు విజేతలకు అభినందనలు తెలిపారు.

వేమూరులో....

విశాలాంధ్ర - వేమూరు : విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు సూచించారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. అవకాశాలను అందిపుచ్చుకొని విద్యార్థులు ఉన్నత స్థానాలను సాధించాలని తెలియజేశారు. కార్యక్రమంలో చావలి గ్రామ సర్పంచ్ విష్ణు మొలకల శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, పంచాయితీ ఇంచార్జ్ కార్యదర్శి నవరాణి, గ్రంథాలయ అధికారి కంచర్ల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సంతమాగులూరులో....

విశాలాంధ్ర - సంతమాగులూరు : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సంతమాగులూరు శాఖలో గురువారం ముగిశాయి. గ్రంథపాలకుడు బాదం విజయభాస్కర్‌రెడ్డి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.

ముఖ్య అతిథులుగా సంతమాగులూరు మండల పరిషత్ అధ్యక్షులు ఎనుబర్ల యలమంద,సర్పంచ్ పుచ్చకాయల నాగేశ్వరావు, కార్తికేయ విద్యాసంస్థల అధినేత పి.వై.శివారెడ్డి, బీసీ హాస్టల్ వార్డెన్ వై. చెన్నకేశవులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రంథాలయానికి ప్రతిరోజు వచ్చే పాఠకుడు బొడ్డు గోవిందరాజులుని అతిథుల సమక్షంలో శాలువాతో సత్కరించారు. అనంతరం వారోత్సవాలు పురస్కరించుకొని విద్యార్థులకు ఏర్పాటు చేసిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు.

నల్లూరుపాలెం శాఖా గ్రంథాలయంలో....

విశాలాంధ్ర - బల్లికురవ : మండలంలోని నల్లూరుపాలెం శాఖా గ్రంథాలయం గురువారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రధానోపాధ్యాయులు వి.వి సుబ్బారావు జి. అవంతిక, బి. సంజన, జి. అమృత, ఎన్. శరణ్య, జి. స్వరూపరాణిలకు కూడా స్కాలర్ షిప్స్ ఇవ్వటం విద్యార్థులను లైబ్రరీకి వచ్చి చదువుకునేలా ప్రోత్సహించటం మంచిదన్నారు. అనంతరం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన చిత్రాలేఖనం, వ్యాసరచన, వకృత్వ, క్యారమ్స్, రంగవల్లుల పోటీలు యందు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.